హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 10-05-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ సమీపంలో ని పాకిస్తాన్ పోస్టులను, డ్రోన్లు ప్రయోగించేందుకు ఉగ్రవాదులు ఏర్పాటు చేసిన లాంచ్ ప్యాడ్ ను భారత సైన్యం ధ్వంసం చేసింది.

2. ఆధీన రేఖ, అంతర్జాతీయ సరిహద్దు వెంట బారాముల్లా నుంచి భుజ్ వరకు సుమారు 25 చోట్ల పాకిస్తాన్ గత రాత్రి జరిపిన వరుస డ్రోన్ దాడులను భారత్ విజయవంతంగా తిప్పికొట్టింది.

3. పాకిస్తాన్ సైన్యం మన దేశ పశ్చిమ సరిహద్దులపై డ్రోన్లు, దూరశ్రేణి ఆయుధాలు, ఫైటర్ జెట్లు ప్రయోగిస్తూ భారత సైనిక సదుపాయాలపై దాడులు చేస్తోందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు.

4. మిస్ వరల్డ్ 72వ ఎడిషన్ ఈ సాయంత్రం హైదరాబాద్, గచ్చిబౌలీ స్టేడియంలో ప్రారంభం కానుంది.

**FUR REV DAY DRONES PAKISTAN**

జమ్మూ సమీపంలో **ని** పాకిస్తాన్ పోస్టులను, డ్రోన్లు ప్రయోగించేందుకు ఉగ్రవాదులు ఏర్పాటు చేసిన లాంచ్ ప్యాడ్ ను భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ ఉదయం 5 గంటలకు అమృత్ సర్ లోని ఖాసా కంటోన్మెంట్ వద్ద శత్రువుకు చెందిన పలు డ్రోన్లు ఎగరడం కనిపించింది. వాటిని వైమానిక, రక్షణ విభాగాలు అప్పటికప్పుడు ధ్వంసం చేశాయి. భారత పశ్చిమ సరిహద్దుల

వెంట పాకిస్తాన్ విచ్చలవిడిగా డ్రోన్ల దాడి కొనసాగించిందని భారత సైన్యం తెలిపింది. పాకిస్తాన్ భారత సార్వభౌమత్వ ఉల్లంఘనకు, పౌరులకు హాని తలపెట్టడంపై భారత సైన్యం తీవ్రంగా విరుచుకుపడింది.

కాగా, ఆధీన రేఖ, అంతర్జాతీయ సరిహద్దు వెంట బారాముల్లా నుంచి భుజ్ వరకు ఉన్న సుమారు 25 చోట్ల పాకిస్తాన్ గత రాత్రి జరిపిన వరుస డ్రోన్ దాడులను భారత సైన్యం విజయవంతంగా తిప్పికొట్టింది. సైనిక, పౌర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు చేశాయి. బారాముల్లా, శ్రీనగర్, అవంతిపోరా, నగ్రోటా, జమ్మూ, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, ఫాజిల్కా, లాల్‌గఢ్ జట్టా , జైసల్మేర్, బార్మర్, భుజ్, కుర్బెట్, లఖినాలా లలో డ్రోన్లతో దాడి చేసిందని రక్షణ వర్గాలు తెలియజేశాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్, అమృత్‌సర్, పఠాన్‌కోట్‌తో సహా సరిహద్దు జిల్లాలపై దాడి కి పాకిస్తాన్ తమ సాయుధ డ్రోన్‌లు ప్రయో గించిందని మా విలేకరి తెలియజేస్తున్నారు. అయితే భారత రక్షణ దళాలు ఆ ప్రయత్నాలను సమర్ధవంతంగా తిప్పికొట్టాయి.

కాగా, పాకిస్తాన్ డ్రోన్ల దాడిలో ఫిరోజ్‌పూర్‌లో, ఒక ఇల్లు దెబ్బతి నగా, దాడి కారణంగా ఒక కుటుంబంలో ముగ్గురు గాయపడ్డారు . వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చే ర్పించి చికిత్స అందిస్తున్నారు. వారు క్షేమంగా ఉన్నట్లు సైన్యం తెలిపింది. ఇలా ఉండగా, పాకిస్తాన్ లోని అఖ్నూర్ ప్రాంతం సియాల్ కోట్ జిల్లా లూని వద్ద ఉగ్రవాద లాంచ్ ప్యాడ్ ను భారత సరిహద్దు భద్రతా దళం పూర్తిగా నాశనం చేసింది. గత రాత్రి జమ్మూ సెక్టార్ లో పాకిస్తాన్ మన వైపు నుంచి ఎటువంటి కవ్వింపు లేకుండానే BSF పోస్టులపై కాల్పులు జరిపింది. భారత సైన్యం గట్టిగా బదులుచెప్పింది. దీంతో అంతర్జాతీయ సరిహద్దు వెంట పాకిస్తాన్ రేంజర్ల ఆస్తులు, పోస్టులు ధ్వంసమయ్యాయి. భారత సైనిక దళాలు హై అలర్ట్ కొనసాగిస్తున్నాయి. గగనతలం ద్వారా పొంచి ఉన్న దాడులను గుర్తించి కౌంటర్ డ్రోన్ వ్యవస్థల ద్వారా నిర్వీర్యం చేసే దిశగా మన సైన్యం పటిష్ట చర్యల్లో నిమగ్నమైంది. పరిస్థితిని అత్యంత సునిశితంగా గమనిస్తూ నిరంతర అప్రమత్తత పాటిస్తున్నది. సరిహద్దు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలు ఇళ్లలోనే

ఉండాలని, అవసరంగా బయటికి రావద్దని, స్థానిక అధికారులు జారీ చేసిన భద్రతా నిబంధనలు గట్టిగా పాటించాలని సైన్యం కోరింది. భయాందోళనలకు గురి కావద్దని, అయితే అప్రమత్తంగా ఉంటూ, తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. ఇలా ఉండగా, అదంపూర్ లో భారత సైన్యానికి చెందిన S-400 వ్యవస్థను పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన JF-17 థండర్స్, హైపర్ సోనిక్ క్షిపణులు ధ్వంసం చేశాయని పాకిస్తాన్ ప్రభుత్వం ఆధ్వర్యంలోని పిటివి న్యూస్ ప్రసారం చేసిన తప్పుడు వార్తలను భారత వైమానిక దళం ఖండించింది.

NSD

**PRESS – BRIEFING**

పాకిస్తాన్ సైన్యం మన దేశ పశ్చిమ సరిహద్దులపై వరుస దాడులకు పాల్పడుతోందని, డ్రోన్లు, దూరశ్రేణి ఆయుధాలు, ఫైటర్ జెట్లు ప్రయోగిస్తూ భారత సైనిక సదుపాయాలపై దాడులు చేస్తోందని కల్నల్ సోఫియా ఈరోజు కొత్త ఢిల్లీలో ప్రత్యేక విలేకరుల సమావేశంలో తెలిపారు. భారత్ అనేక ప్రమాదాలను తిప్పి కొట్టిందని, 26 కు పైగా స్థలాల్లో పాక్ గగనతలం ద్వారా చొరబాటుకు ప్రయత్నించిందని ఆమె వివరించారు. ఈ అర్ధరాత్రి 1.40 నిమిషాలకు పంజాబ్ లోని వైమానిక కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ ఆర్మీ హైస్పీడ్ క్షిపణులను ప్రయోగించిందని కూడా కల్నల్ సోఫియా తెలిపారు.

**సౌండ్ బైట్ ... కల్నల్ సోఫియా**

NSD

**OPERATION SINDOOR BRIEFING**

పాకిస్తాన్ వైపు నుంచి రెచ్చగొట్టే చర్యలను గట్టిగా ఎదుర్కొనేందుకు భారత సైనిక దళాలు, పాకిస్తాన్ సైన్య లక్ష్యాలపై దాడులు చేసింది. ఆ దేశపు సాంకేతిక సదుపాయాలు, కమాండ్ కంట్రోల్ కేంద్రం, రాడార్ స్థలాలు, ఆయుధ నిల్వ కేంద్రాలపైన ఈ దాడులు చేసింది. రఫికీ, మురీద్, చక్లాలా, రహీం యార్ ఖాన్, మొదలైన భారత యుద్ధ విమానాలకు లక్ష్యంగా ఉన్నాయి. ఆపరేషన్ సిందూర్ పై వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేక విలేకరుల

సమావేశంలో భారత సైనిక చర్యలను వివరించారు. పరిస్థితిని మరింత జఠిలం చేసే దృష్టితో పాకిస్తాన్ తన సైన్యాన్ని పార్వర్డ్ ప్రాంతాల దిశగా తరలిస్తున్నదని ఆమె తెలిపారు. భారత సైనిక దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని, శత్రువుల చర్యలను సమర్ధంగా తిప్పికొడుతున్నాయని తెలిపారు. పసుల్, సియాల్ కోట్ వైమానిక స్థావరాల్లోని రాడార్ లను మన దేశం లక్ష్యంగా చేసుకుందని చెప్పారు. పాకిస్తాన్ చర్యలకు గట్టి సమాధానం చెప్పేందుకు మన సైన్యం నిర్ధేషిత మిలటరి లక్ష్యాలపై మాత్రమే దాడి చేస్తోందని వ్యోమిలకా వివరించారు.

**సౌండ్ బైట్ … వ్యోమికా సింగ్**

రెచ్చగొట్టే చర్యలు, ఉద్రిక్తతను పెంచే దృష్టిని పాకిస్తాన్ అవలంభిస్తోందని అందుకు అనుగుణంగానే మన దేశం స్పందించిందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలియజేశారు.

**సౌండ్ బైట్ … విక్రమ్ మిస్రీ**

NSD

## LT. GEN. RAJEEV CHOPRA

ప్రజలు తప్పుడు సమాచారాన్ని విశ్వసించవద్దని, ప్రభుత్వం **అధికారిక** విలేకరుల సమావేశాల్లో తెలిపే సమాచారాన్నే నమ్మాలని రక్షణ రంగ విశ్లేషకుడు లెఫ్ట్ నెంట్ జనరల్ రాజీవ్ చోప్రా కోరారు. ఆయన ఆకాశవాణి న్యూస్ తో మాట్లాడుతూ…

**సౌండ్ బైట్ … రాజీప్ చోప్రా**

NSD

### TELANGANA - MISS WORLD

మిస్ వరల్డ్ 72వ ఎడిషన్ ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు హైదరాబాద్ సర్వం సన్నద్ధమైంది. ఈ సాయంత్రం గచ్చిబౌలీ స్టేడియంలో ఈ ఉత్సవం కన్నుల పండగగా ప్రారంభం కానుంది. తెలంగాణ సంస్కృతికి విశ్వ వ్యాప్త సుందరీమణుల అందాలు తోడై మూడు వారాల పాటు ఈ ఉత్సవం సందడి చేయనుంది. 73 ఏళ్ల మిస్ వరల్డ్ చరిత్రలో మన దేశం వరుసగా

రెండేళ్లు ఈ ఉత్సవం నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిస్ వరల్డ్ పోటీలను ప్రారంభిస్తారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిధులకు విందు ఇస్తారు.

NSD

**KAH DP-I 10.05.2025**

**FUR REV DAY DRONES PAKISTAN**

Indian Army near Jammu has destroyed Pakistani Posts and Terrorist Launch Pad from where Tube-Launched Drones were being launched. At around 5 AM this morning, multiple enemy armed drones were spotted flying over Khasa Cantt in Amritsar. The hostile drones were instantly engaged and destroyed by the air defence units. The Indian Army said that Pakistan's blatant escalation with drone strikes and other munitions continues along India's western borders. It added Pakistan's blatant attempt to violate India's sovereignty and endanger civilians is unacceptable.

The Indian Defence Forces have also successfully thwarted the series of drone attacks at 26 locations by Pakistan last night ranging from the Baramulla to Bhuj situated at the International Border and the Line of Control. These include suspected armed drones posing potential threats to civilian and military targets. According to Defence sources, the locations include Baramulla, Srinagar, Avantipora, Nagrota, Jammu, Ferozepur, Pathankot, Fazilka, Lalgarh Jatta, Jaisalmer, Barmer, Bhuj, Kuarbet and Lakhi Nala. Armed drones attempted to attack border districts in Punjab, including Ferozepur, Amritsar, and Pathankot, but Indian defence forces successfully repulsed and neutralised these attempts. However, in Ferozepur, a house was damaged, and three family members were injured due to the attack, receiving burn injuries. They have been admitted to a government hospital and are reported to be safe. Meanwhile, the Border Security Force (BSF) has completely destroyed the terrorist launch pad at Looni, District Sialkot opposite Akhnoor area in Pakistan. Pakistan initiated unprovoked firing on BSF posts in the Jammu Sector last night which was responded in a commensurate manner, causing widespread damage to the posts and assets of the Pakistan Rangers along the International Boundary.

The Indian Armed Forces are maintaining a high state of alert, and all such aerial threats are being tracked and engaged effectively using

counter-drone systems. The situation is under close and constant watch, and prompt action is being taken wherever necessary. Citizens, living in border areas, are advised to remain indoors, limit unnecessary movement, and strictly follow safety instructions issued by local authorities. They have said that there is no need to panic but heightened vigilance and precautions are essential.

Meanwhile, Indian Air Force has categorically rejected the false claim that Pakistan Air Force's JF-17 Thunder's hypersonic missiles have destroyed India's S-400 system in Adampur, as reported by Pakistani state-run PTV News

**ANAND/ BHANU/1022**

**KAH :: KAVITA DP-I 10.05.2025**

**OPERATION SINDOOR BRIEFING**

Indian Armed Forces have carried out precious attacks on Pakistan military targets including technical infrastructure, command and control centre, radar sites and weapon storage areas in retaliation to Islamabad's escalatory and provocative actions. India targeted Rafiqui, Murid, Chaklala, Rahimyar Khan, among others were engaged using air launched weapons from Indian fighter aircrafts. In a special briefing on Operation Sindoor, Wing Commander Vyomika Singh elaborated the details of the actions taken by the Armed Forces. She informed that the Pakistan army has been observed moving its troops towards forward areas indicating an offensive intent to further escalate the situation. She asserted that Indian Armed Forces are in a state of operational readiness and all hostile actions have been effectively countered. She said radar sites in Pasur and Sialkot aviation base were also targeted. She added that Indian Armed Forces carried out precision attack only at identified military targets in response to Pakistan action.

**(S/B- Vyomika Singh/Colonel Sofiya Qureshi)**

Colonel Sofiya Qureshi informed that Pakistani army is continuously attacking the western borders by using drones, long-range weapons, loitering munitions and fighter jets. She said, India effectively neutralized the attacks. She added that the Pakistani side tried to infiltrate through air at more than 26 places from Srinagar to Chhaliya, and they damaged the country's equipment and personnel at air force bases in

Udhampur, Bhuj, Pathankot, Bathinda. Colonel Qureshi added that Pakistan used high-speed missiles to target Punjab's air base last night and they even attacked health facilities and schools in Srinagar, Avantipur and Udhampur. She said, Indian armed forces committed to non-escalation, provided Pakistan side reciprocates.

**(S/B- Vyomika Singh/Colonel Sofiya Qureshi)**

Wing Commander Vyomika Singh also pointed towards the malicious misinformation campaign of Pakistani side that they destructed Indian S-400 system, and damaged airfields at Suratgarh and Sirsa. She unequivocally rejected these false claims being spread by Pakistan.

**(S/B- Vyomika Singh/Colonel Sofiya Qureshi)**

Foreign Secretary Vikram Mistri said, it is Pakistani act that constituted provocation and escalation and in response to Pakistani actions, India responded in measured way.

**(S/B- Vikram Misri)**

**BHUPENDRA/ANAND/1145**

**LT. GEN. RAJEEV CHOPRA**

Speaking to Akashvani News, defence analyst, Lt. Gen. Rajeev Chopra urged citizens not to believe in misinformation and to rely only on trusted sources, such as official government press briefings.

**[S/B-RAJEEV CHOPRA-1 MIN 7 SECS]**

**SHUKLA::ANJALI MP-I 10.05.2025**

**TELANGANA - MISS WORLD**

The stage is set for the grand inaugural event of the 72nd edition of the Miss World pageant in Hyderabad this evening. The opening ceremony will take place at the Gachibowli Indoor Stadium in Hyderabad. The event marks the beginning of a three-week jamboree that promises to blend glamour, culture, and social purpose across Telangana. This is for the first time in Miss World's 73-year history that a country hosts the pageant for two consecutive years, following the 71st edition held in Mumbai in March last year. Miss World limited CEO Julia Morley announced the decision to host the pageant in Telangana in February this year and said it’s about empowering communities, celebrating diversity, and making a lasting impact through commitment to beauty with a purpose. Telangana Tourism Department has unveiled a

detailed schedule for the event, which will see contestants travel beyond Hyderabad to experience the cultural and historic richness of Warangal, Pochampally, Buddhavanam, Yadagirigutta, and Mahabubnagar. One of the key highlights in Hyderabad will be a heritage walk through Charminar and Laad Bazaar on 13th of this month. Contestants will also visit AIG Hospitals and tour the Telangana Police Integrated Command and Control Centre (TGPICCC) to learn about safety and tourism initiatives. The competitive rounds will begin with the Continental Finale on 20th of this month and the Talent Finale will take place at Shilpakala Vedika on 22nd of this month. The prestigious 'Beauty with a Purpose' event will be held on 26th and the pageant will culminate in a grand finale on 31st of this month, where the new Miss World and other title-holders will be crowned. Their journey will conclude with a formal meeting and high tea with the Governor and Chief Minister of Telangana at Raj Bhavan on 2nd June, coinciding with Telangana State Formation Day. **MS LAKSHMI/HYDERABAD/MAIL/0729**